క్లుప్తంగా

అంతరజిల్లా ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థిని



కారెంపూడి: మండలంలోని ఒప్పిచర్ల జెడ్పీ హైస్కూలు విద్యార్థిని రాంపాటి నాగశ్రీలక్ష్మి ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్–17 ఖోఖో జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం విజయలలిత శుక్రవారం తెలిపారు. గత 28వ తేదీ నకరికల్లులో జరిగిన జిల్లా జట్టు ఎంపికలో నాగశ్రీలక్ష్మి ప్రతిభ చూపిందని పేర్కొన్నారు. నవంబరు 2వ తేదీ నుంచి అనకాపల్లి జిల్లా తుమ్మపాలెంలో జరగనున్న అంతరజిల్లాల ఖోఖో పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు చినరత్తయ్యను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయుడు హనుమంతరావు విద్యార్థినికి ప్రోత్సాహక నగదును అందించారు.

నేటి నుంచి సత్రశాలలో అన్నదానం



రెంటచింతల: మండలంలోని సత్రశాల వద్ద వేంచేసిన అతి ప్రాచీన శైవక్షేత్రమైన గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో కార్తికమాసం సందర్భంగా శనివారం నుంచి వివిధ మాల దారులకు, భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవదాయశాఖ ఈఓ గాదె రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీ నుంచి డిసెంబర్ 1వరకు దేవస్థానాన్ని సందర్శించుకునే భక్తులకు, మాలదారులకు అన్నదానంతో పాటు పలు మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిట్టేలా శివశర్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు 'మన్నెం' విద్యార్థిని ఎంపిక



పిడుగురాళ్ల: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్‌డీ సుహానా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైందని పాఠశాల హెచ్‌ఎం ఎల్‌. ధనలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు దానియేలు తెలిపారు. 68వ ఎస్‌టీఎఫ్‌ఐ ఉమ్మడి గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ విభాగం ట్రిపుల్ జంప్‌లో ప్రథమ స్థానం సాధించింది. ఈ క్రమంలోనే ఈ నెల 3, 4వ తేదీలలో శ్రీకాకుళం జిల్లాల్లోని కేఆర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ విభాగంలో పాల్గొనుందని తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో పథకాలను సాధించాలని సుహానాకు సూచించారు. ఎం.మోహన్‌కుమారి, ఎస్‌వీఆర్ సౌజన్య, వి.శివరామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడవాలి



దాచేపల్లి: క్రైస్తవ్యాన్ని బతికించేందుకు మార్టిన్ లూథర్ మహనీయుడు చేసిన సేవలు గుర్తు చేసుకుని ఆయన బాటలో పయనించాలని పాస్టర్ గనుపల్లి శ్యాం ప్రసన్నకుమార్ అన్నారు. ఆంధ్రా ఇవాంజిలికల్ చర్చి వ్యవస్థాపకులు మార్టిన్ లూథర్ జన్మదినోత్సవం సందర్భంగా మండలవ్యాప్తంగా గురువారం మతోద్ధారణ పండుగ జరుపుకొన్నారు. లూథరన్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగి ర్యాలీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రీస్తు బోధలు ప్రజలకు చాటిచెప్పేందుకు మార్టిన్ లూథర్ సేవలు చేసిన కృషి మరువలేనిదని ఆయన చెప్పారు. మార్టిన్ లూథర్ చేసిన సేవ ఫలితంగానే ఈ రోజు ప్రతి క్రైస్తవుడి ఇంట్లో బైబిల్ ఉందన్నారు. డేలిగేట్స్ వీనుకొండ బాబు, శ్రీపతి కాశయ్య పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత

పిడుగురాళ్ల: పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికుల చేత గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ చేపట్టారు. తాను దగ్గర ఉండి రైల్వే స్టేషన్ రోడ్డులోని చెత్తను పారిశుద్ధ్య కార్మికుల చేత తొలగింపజేశారు. అలాగే గుంతల మయమైన రోడ్లను పూడ్చించారు. మున్సిపల్ కమిషనర్‌తోపాటు పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్తికం.. పరమ పవిత్రం

- శివకేశవులకు ప్రీతికర మాసం
- ప్రవాహ జలస్నానం బహు పుణ్యప్రదం
- నేటి నుంచి కార్తిక మాసం ప్రారంభం



భైద వద్ద కృష్ణానదిలో స్నానమాచరిస్తున్న భక్తులు (ఫైల్)

గురజాల: దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తిక మాసం శివకేశవులకు ఎంతో ప్రీతికర మాసం. కార్తిక మాసంలో దీప దర్శనం సర్వపాప హరణం అని భక్తుల నమ్మకం. సంవత్సరంలోని 12 మాసాల్లో కార్తిక మాసం పవిత్రమైన మాసంగా భక్తులు విశ్వసిస్తారు. ఈ మాసంలో భక్తుల మనస్సు ఓంనమశివయ స్మరణతో పరవశిస్తుంటుంది. పార్వతీ పరమేశ్వరుల సాక్ష్యాత్కారమే కార్తికమాసం. కార్తిక మాసం అంటే శతకోటి జన్మల పుణ్యంగా భావిస్తుంటారు. ఈ మాసంలో ఉపవాస దీక్షలు, నిష్టతో పూజలు, ఆలయాల దర్శనాలు చేస్తే కై లసాన్ని చేరుకుంటారని ఎక్కువమంది విశ్వసిస్తారు. కార్తిక మాసంలో దేవతాస్నానం (వేకువజామున) చేస్తే యాగఫలం సిద్ధిస్తుందని పురణాలు చెబుతాయి. ప్రధానంగా ఈ మాసంలో సోమవారాలు, ఏదాదశి, శనివారంతోపాటు ఇతర రోజుల్లో కూడా ఈ నెల రోజులు అన్ని పుణ్యదినాలేనని చెబుతారు.

స్నాన ఫలితం..

కార్తిక మాసాల్లో నదుల్లో స్నానాలు చేస్తే మంచిది. నది అందుబాటులో లేనివారు బావులు వద్ద, బోర్లు వద్ద స్నానమాచరించి దేవాలయాలను సందర్శిస్తే మంచిది. కార్తిక మాసం నెలరోజుల్లో ఒక్క రోజైనా శివుడిని, విష్ణువుని దర్శించుకుంటే మంచింది. అవకాశం లేనివారు శుక్ల, పాడ్యమి, పౌర్ణమి అమావాస్య దినాల్లో దేవతాస్నానం చేస్తే పుణ్య ఫలితం వస్తుంది.

ఉపవాస ఫలితం..

కార్తిక సోమవారం ఆచరించేవారు మరణం తర్వాత కైలాసంలో శివ సన్నిధిని చేరుకుంటారని పురాణాలు చెబుతాయి. ఇదే నెలలో ఏ సోమవారాన్ని ఆచరించినా వేయి అశ్వమేధాల యాగా ఫలాన్ని పొందుతారని, అందువలన ఈ మాసంలో ఉపవాసం చేస్తే ఎంతో మేలు జరుగుతుందని నమ్మకం.

దీపారాధన ..

కార్తిక మాసంలో వేకువజామున నిద్ర లేచి నదిలో స్నానమాచరించి శివవిష్ణువులకు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధ చేయడం మంచిది. కార్తిక మాసంలో ఈ విధంగా దీపారాధన దర్శన భాగ్యం సర్వపాప హరణం. ఆవు నెయ్యి, నువ్వుల నూనెతో దీపారాధన చేయడం ఎంతో శ్రేష్టం. అలాగే దీపం కింద భాగం బ్రహ్మగా, స్థంభం విష్ణువు ప్రతిరూపంగా, ప్రమిదను శివునిగా పురణాల్లో చెబుతారు. దీపాలు నదుల్లో, చెరువుల్లో కాలువల్లో వదలడం ద్వారా చేసిన పాపాలు సమసిపోతాయన్నది నమ్మకం.

వన భోజనం..

బ్రహ్మ ముహుర్తంలో నిద్రలేచి స్నానమాచరించి సంధ్యోపాసన చేసి కార్తిక పురాణం పారాయణం చేయాలి. అలాగే అన్ని రకాల వృక్షాలతో పాటు ఉసిరి చెట్టు ఉన్న తోటల్లో వన భోజనం చేస్తే పాపా నుంచి విముక్తి పొందుతారు. అలాగే కార్తీక దామోదరుడైన విష్ణుమూర్తి అనుగ్రహం ప్రాప్తి చేకూరుతుంది.

ఆహార నియమాలు..

ఈ మాసంలో గుమ్మడికాయ, పెద్ద ఉల్లి, వెల్లుల్లి, ఇంగువ, ముల్లంగి దుంప, శనగ, పెసర, మినుములు, అలచందలు, నువ్వులు, మాసం తిన రాదు. ఆదివారాల్లో ఉసిరికాయ, కొబ్బరి తినరాదు. కార్తిక మాసంలో ఇవి తింటే ఏడు జన్మల దాకా దరిద్రంలో కొట్టుమిట్టాడాల్సివస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

ప్రముఖ శైవ క్షేత్రాలు..

నియోజకవర్గంలోని గురజాల, దాచేపల్లి, మాచవరం, పిడుగురాళ్ల మండలాల్లో పేరుగాంచిన శైవక్షేత్రాలు ఉన్నాయి. కార్తిక మాసం పురస్కరించుకుని నెల రోజుల పాటు ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరగనున్నాయి. గురజాలలోని అమర లింగేశ్వర స్వామి, ముక్కంటేశ్వరస్వామి, గంగా భవాని ఇష్టకామేశ్వర స్వామి దేవాలయాలు, దాచేపల్లిలోని శివాలయం, భట్రుపాలెం గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, పిడుగురాళ్ల మండల పరిధిలోని గుత్తికొండ బిలం, తుమ్మలచెరువు గ్రామంలో మరకత లింగం, బ్రాహ్మణపల్లిలో కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం, మరియు గ్రామాల్లోని శివాలయాలు, మాచవరం మండలం పరిధిలోని మోర్జంపాడు గ్రామంలో బుగ్గమల్లేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. తుమ్మలచెరువు గ్రామంలో మరకత లింగం దేవాలయంలో కోటి దీపోత్సవం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటుచేశారు.



భైద బిలంలో వేంచేసియున్న స్వామి వారు



మాచవరం మండలంలోని బుగ్గమల్లేశ్వర స్వామి వారు

భక్తిశ్రద్ధలతో దీపావళి వేడుకలు



పిడుగురాళ్లలో బాణసంచా వెలిగిస్తున్న చిన్నారులు



గురజాలలో టపాసులు కాల్చుతున్న దృశ్యం

బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించిన ప్రజలు

గురజాల: కులమతాలకతీతంగా నిర్వహించుకునే పండుగల్లో దీపావళి ఒకటి. చిన్నా పెద్దా తేడా లేకుండా టపాసులు పేలుస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు. గురువారం దీపావళి పర్వదినం సందర్భంగా ఇళ్లను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్ది టపాసులను కాల్చారు. టపాసులు కాల్చడానికి చిన్నా పెద్దా తేడా లేకుండా పోటీ పడ్డారు.

రెంటచింతలలో...

రెంటచింతల: దీపావళి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ఘనంగా జరుపుకొన్నారు. దీపావళి సందర్భంగా చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంతో టపాసులు కాల్చారు. టపాసుల ధరలు ఆకాశాన్ని తాకడంతో పండుగకళ కొంత కళతప్పింది. కుటుంబ సభ్యులకు, బంధువులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

దాచేపల్లిలో...

దాచేపల్లి: దీపావళి పండుగ వేడుకలు మండలవ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. నగర పంచాయతీతో పాటుగా గ్రామాల్లోని పలు దేవాలయాలకు ప్రజలు వెళ్లి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఇళ్ల ముంగిట దీపాలు వెలిగించారు. పండుగ వేడుకల సందర్భంగా బాణసంచాలు భారీగా కాల్చారు. నారాయణపురంలోని బ్రహ్మనాయుడు ఆడిటోరియం, పాత పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.

మాచవరంలో...

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో దీపావళి పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు. యువకులు ఉత్సాహంగా టపాసులు పేల్చి, సందడి చేశారు.

పిడుగురాళ్లలో...

పిడుగురాళ్ల: దీపావళి పండగను పట్టణ ప్రజలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ప్రాంగణంలో బాణసంచా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. పిల్లలు, మహిళలు, యువకులు ఉత్సాహంగా బాణసంచా కాల్చారు. తొలుత ఉదయం దేవాలయాలకు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



నారాయణపురంలో టపాసులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

అమరజీవి త్యాగం.. అజరామరం

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ వేడుకలు



పిడుగురాళ్ల ఐలాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పిడుగురాళ్ల: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఐలాండ్ సెంటర్, జానపాడు రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి, మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించిన ఆదర్శ వ్యక్తి అని తెలిపారు. పొట్టి రాములును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జూలకంటి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్‌లు గర్నె నాగేశ్వరరావు, పసుపులేటి ఆనంద్, మాదాల కిరణ్‌కుమార్, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆలేటి కనకయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్లు పతంగి అమర్, చల్లగుండ్ల స్వామి, ఆర్యవైశ్య నాయకులు మద్దాలి శివి, నాగేశ్వరరావు, సైదారావు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాచవరంలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

విజయపురిసౌత్: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శుక్రవారం నాగార్జునసాగర్ రైట్ కెనాల్ పవర్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ సి.అప్పాజి మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్షను చేపట్టిన గొప్ప నాయకుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అమరణ దీక్షతోనే తన ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్ర ఏర్పాటుకు కారకుడయ్యారని తెలిపారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల, పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎం.అక్బర్, బి.మోహన్‌బాబు, రాజారెడ్డి, ఏఈలు బి.శ్రీను, సల్మా, జూనియర్ ఇంజనీర్ రాణి, ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ రీజనల్ సెక్రటరీ బి.సురజ్ చంద్, జెన్‌కో సెక్యూరిటీ హెడ్‌గార్డ్ మహేష్, ఉద్యోగులు విజిత్, లక్ష్మి, రమణ, వెంకటేశ్వర్లు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



రైట్‌కెనాల్ పవర్‌హౌస్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఈఈ అప్పాజీ, ఇంజనీర్లు

మాచవరంలో...

మాచవరం: మాచవరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

సత్తెనపల్లి: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఎన్జీఓ హోం సెంటర్‌లో ఇందిరా గాంధీ విగ్రహానికి, గాంధీ చౌక్‌లో ఇందిరా గాంధీ విగ్రహానికి, నాగన్నకుంట ఏరియాలో ఇందిరా గాంధీ విగ్రహానికి, వడవల్లి ఇందిరా గాంధీ విగ్రహానికి, రైల్వే గేట్ సెంటర్లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్ హాజరుకాగా, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బొక్క చిన్న గురు, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ భాషా, పట్టణ పార్టీ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్ పాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా పేరుగాంచారన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవం

విజయపురిసౌత్: స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాలలలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ అధికారి డి.విజయకుమార్ విద్యార్థులచే జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు గ్రామంలోని వీధుల్లో ఐక్యత కోసం పరుగు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కె మహమ్మద్‌బాష, పీడీ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రెంటచింతల: స్వాతంత్ర్య ఉద్యమంలో ఉక్కు సంకల్పంతో ఎన్నో పోరాటాలు చేసి ఉక్కు మనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయి పటేల్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.మోహన్ అన్నారు. గురువారం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ భాగ్యమేరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఒకరికి తీవ్రగాయాలు

చిలకలూరిపేటటౌన్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చిలకలూరిపేటకు చెందిన మంద్రు తిరుమల కిషోర్, భావనారుషినగర్ వాసి కుమ్మరిగుంట లీలాకృష్ణ స్నేహితుడితో కలిసి టీ తాగేందుకు శుక్రవారం బయలు దేరారు. నరసరావుపేట సెంటర్ నుంచి టీడీపీ కార్యాలయం వద్ద కేపీ రెస్టారెంట్ వైపు మలుపు తిప్పుతుండగా, అదే సమయంలో నరసరావుపేట నుంచి వేగంగా వస్తున్న బైక్ వీరి స్కూటీని ఢీ కొట్టింది. దీంతో స్కూటీపై ఉన్న ఇద్దరూ కిందపడి తీవ్రంగా గాయపడ్డారు.

రెగ్యులర్ సిలిండర్ తీసుకునే ప్రతి ఒక్కరూ అర్హులే

పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

పిడుగురాళ్ల: రెగ్యులర్‌గా గ్యాస్ కొనుగోలు చేసే దీపం పథకం సబంధించిన వారు అందరూ దీపం 2 పథకానికి అర్హులేనని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం దీపం–2 పథకం ద్వారా గ్యాస్ సిలెండర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ మధుబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ రెగ్యులర్‌గా గ్యాస్ వినియోగిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ కలిగిన వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడారు. అనంతరం 4వ వార్డులో లబ్ధిదారురాలి గృహానికి వెళ్లి కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు సిలెండర్ అందజేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి నారదమణి, ఆర్డీఓ ఇ.మురళీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీధర్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నా రు. శుక్రవారం మండలంలోని శ్రీరాంపురంతండా, రచ్చమల్లపాడులో జరిగిన ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రా రంభించి, లబ్ధిదారులకు సిలెండర్లు పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి జగదీశ్వరరెడ్డి, ఎంపీడీఓ డి.ప్రసాద్, తహసీల్దార్ బాషా, టీడీపీ మండల అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పింఛన్లు

పిడుగురాళ్ల: అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పింఛన్లు అందించటం జరుగుతుందని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తెలిపారు. పట్టణంలోని 4వ వార్డులో శుక్రవారం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పింఛన్లు అందిస్తున్నామన్నారు. నూతన పింఛన్లు కూడా త్వరలోనే దరఖాస్తులు చేసుకునే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆర్డీఓ ఇ.మురళీ కృష్ణ, తహసీల్దార్ మధుబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, టీడీపీ, జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గురజాల రూరల్ (పల్లెగుంత): విధి నిర్వహణలో ఎవరూ అలసత్వం వహించవద్దని ఎంపీడీఓ గౌసియా బేగం అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వంద శాతం పింఛన్ పంపిణీ చేయాలన్నారు.



పిడుగురాళ్లలో దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

ఆత్మహత్య చేసుకున్న మహిళ మృతి

చిలకలూరిపేటటౌన్: తల్లి తనకు డబ్బులు ఇవ్వలేదని బెదిరించేందుకు ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణంలోని వడ్డెరపాలెంకు చెందిన శిఖరం శివమ్మకు 20 ఏళ్ల కిందట కారంపూడి మండలం చింతపూడి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. రెండేళ్ల కిందట భర్త అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. దీంతో శివమ్మ పట్టణంలోని తల్లివద్దకు వచ్చి ముఠాకూలీగా పనులు చేసుకుంటూ జీవిస్తుంది. గతనెల 25వ తేదీన తల్లిని డబ్బులు కావాలంటూ శివమ్మ అడగ్గా ఇవ్వకపోవడంతో ఎలుకల మందు తిన్నది. కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శివమ్మ (40) శుక్రవారం మృతి చెందింది. చికిత్స పొందే సమయంలో మృతురాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతిరాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

వాలీబాల్ జట్టుకు సొలస విద్యార్థినులు

నాదెండ్ల: యడ్లపాడు మండలం సొలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు క్రీడాకారులు గుంటూరు జిల్లా నుంచి రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న వెంగళశెట్టి ఐశ్వర్య, జె మేరి సునీతలు శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 14 బాలికల విభాగం పోటీల్లో గుంటూరు జిల్లా జట్టు తరఫున ఆడారు. చక్కటి ప్రతిభ చూపిన ఇరువురినీ రాష్ట్రజట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వెంకట కృష్ణమాచారి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రజట్టుకు ఎంపికకావటం సంతోషకరమన్నారు. వీరికి శిక్షణనిచ్చిన పీఈటీ కారసాల మధు, ఉపాధ్యాయులను అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE - CUM - ASSISTANT SESSION JUDGE: MEDCHAL DISTRICT, AT: MEDCHAL.
I.A.No. 510 OF 2023 IN I.P.No. 03 OF 2022

Between :
K.Sunitha, W/o.K. Brahmanandam, Aged about 45 years, Occ: Business R/o. H.No.8-49,Srinivas Nagar, Near Saibaba Temple, Chintal, Hyderabad – 500054.
... Petitioner / Petitioner
And
1.Nandayala Papaya, S/o Late N.Rangayya, Aged about 45 years, Occ: Ex. Service man (Security), R/o. Plot No.22, Laxminagar Old Alwal-500010.
2. D.Satya Narayana, S/o.Not know to the petitioner, Aged about 49 years, Occ: Business, R/o.H.No.,6-3-1192/12,Kundan Bagh, Shop No. Laxmi Narashayaa Kirana General Store - 500016.
3.K.David, S/o.Not known to the petitioner Aged about 46 years, Occ: Ex. Service man (Security), R/o.H.No.2-12-59, Beerappa-guda, Near Mee seva, R.R.Dist-500039
4.Chinta Venkata Ramreddy, S/o.Not know to the petitioner, Aged about 49 years, Occ: Ex. Service man (Security), R/o. H.No.5-9-67/95B, Devi Kalian Nagar, Yapral - 500087.
5. Byreddy Bhasiv Reddy, S/o.Anjaneya Reddy, Aged about 55 years, Occ: Agriculture, R/o.H.No.2-11, Gadevaripalli, Guntur, A.P.522614.
6. Y.Seshagiri Rao, S/o.Not Known, Aged about 55 years Occ: Business, R/o.10-254, New Gayathri Nagar, Jillelguda, Hyderabad-500097. ...Respondents /Respondents
To,
5. Byreddy Bhasiv Reddy,
...Respondent / R5
IT IS INFORM TO ALL PUBLIC THAT above IP is filed for appeal for order which defendant received from Principal Senior Civil Judge, same posted on **06th November 2024,** if anybody has objection for above IP may appear in front of this hon'ble court before 10.30 AM as him or else representing by his advocate, failing which this Hon'ble Court will proceed this matter as per law.
// By Order of Hon'ble Court //
Sd/- VEMPATI MALLIKARJUN SHASTRY, M.A.Criminology & Police Science, LL.B., **Advocate,**
Off: 14-3-181/B & 213, Opp. Bhagvathi Medical Store Adjacent to Vande Mataram Balvatika School, Goshamahal Road Begum Bazar, Hyderabad - 500012

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పిడుగురాళ్ల: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలోని రైల్వే ఫ్లై ఓవర్ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సరావుపేటకు చెందిన మల్లెల వీరాంజనేయులు(35) పిడుగురాళ్ల పట్టణంలోని కుమ్మరిపాలెంలో తన అత్తవారింటికి దీపావళి సందర్భంగా వచ్చి మళ్లీ ఉదయం 4 గంటల సమయంలో తిరిగి నర్సరావుపేట వెళ్తుండగా రైల్వే ఫ్లై ఓవర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో వీరాంజనేయులు(35) అక్కడిక్కడే మృతి చెందాడు. ఈవిషయాన్ని గుర్తించిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించటంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఉసురుతీసిన కలహాలు

ఈపూరు : మండలంలోని ఇనిమెళ్ల గ్రామంలో ఓ వివాహిత ఉరివేసుకొని మృతిచెందింది. పోలీసులు కథనం ప్రకారం.. ఇనిమెళ్ల గ్రామానికి చెందిన చవల భూలక్ష్మి (35) కొద్దిరోజులుగా కుటుంబ కలహాలతో సతమతమవుతోంది. అయితే వీటిని తట్టుకోలేక ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.. మృతురాలికి 15 సంవత్సరం క్రితం వివాహమైంది. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు.